విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
గురువారం 28 డిసెంబర్ 2023 8పేజీలు

ఎస్‌వియూ ఉప కులపతిగా
ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర విద్యాలయ నూతన ఉపకులపతిగా ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ వి శ్రీకాంత్ రెడ్డి 1992లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా సైకాలజీ డిపార్ట్మెంట్లో చేరారు. తర్వాత అసోసియేషన్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందారు. శ్రీ వెంకటేశ్వర విద్యాలయానికి పిఆర్ఓ గా బాధ్యతలు నిర్వహించారు .సైకాలజీ విభాగాధిపతిగా , బి ఓ యస్ చైర్మన్‌గా పలు సంవత్సరాలు పనిచేశారు.శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి డీన్ అకాడమిక్ అఫైర్స్ గా విజయవంతంగా బాధ్యత నిర్వహించారు .ఆ తర్వాత శ్రీ వెంకటేశ్వర సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ,ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 2021-2022 మధ్య ఎస్ వి యు రెక్టార్ బాధ్యతలు నిర్వహించారు. 2022 డిసెంబర్లో పదవీ విరమణ చేసిన వీరిని రాష్ట్ర ఉన్నత విద్యా రెగ్యులేటరీ మానిటరింగ్ కమీషన్ నంబర్ గా ఎంపిక చేసింది ప్రభుత్వం. ప్రస్తుతం అమరావతిలో ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న వారిని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది .శ్రీకాంత్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు .అభినందనలు తెలియజేస్తున్నారు.

అంతర్ రాష్ట్ర
దొంగల ముఠా అరెస్ట్

--- 30 లక్షల విలువ చేసే బంగారు నగలు స్వాధీనం ---

విశాలాంధ్ర -చిత్తూరు: రాత్రి వేళలో ఇంటి దొంగతనాలకు బ్యాంకు దొంగతనాలకు పాల్పడుతున్న 6 మంది మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన వారి వద్ద నుంచి 30 లక్షల విలువ చేసి బంగారు నగలతో పాటు రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు ముద్దా యిలను పలమనేరు - గంగవరం ఫ్లైఓవర్ దగ్గర పలమనేరు పోలీసులు అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ముద్దాయిల పైన ఆంధ్ర రాష్ట్రం తో పాటు కర్ణాటక, తమిళనాడు కేరళ రాష్ట్రాలలో కూడా పలు కేసులు ఉన్నట్లు వివరించారు ఇతర రాష్ట్రాల పోలీసులు కూడా వీరి కోసం వెతుతున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇటీవల పలమనేరు, పుంగనూరు, కుప్పం సర్కిల్ల పరిధిలో జరిగినటువంటి దొంగతనాలకు సంబంధించి పలమనేరు డి.ఎస్.పి. సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలోని పుంగనూరు, సదుం, గంగవరం రామకుప్పంలో రాత్రి సమయంలో జరిగిన దొంగతనాలను ఛేదించు క్రమంలో పలమనేరు డి.ఎస్పీ 4 బృందా లుగా ఏర్పరిచి ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ తమిళనాడు అంతట వారి గురించి విచారణ జరిపించగా కేవలం ఇళ్ళలోనే కాకుండా బ్యాంకు దోపిడిలు కూడా చేసేవారిని నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ఈ ముఠా పలమనేరు - గంగవరం ఫ్లైఓవర్ దగ్గర ఉన్నట్లు బుధవారం ఉదయం సమాచారం రావడంతో మోస్ట్ వాంటెడ్

2లో

---- ప్రతి కుటుంబం బాగుండాలన్నదే ----

ప్రధాని ఆశయం: పీయూష్ కుమార్

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగే లక్ష్యంగా
కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్

వికసిత భారత సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించిన కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి : 2047 నాటికి దేశంలోని 30 లక్షల కుటుంబాలు, 140 కోట్ల జనాభా బాగుండలని, ప్రపంచ దేశాల్లో ముందు వరుసలో వుండాల న్నదే భారత ప్రధాని ఆశయమని అడిషనల్ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీయూష్ కుమార్ అన్నారు. తిరుపతి జీవకోన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పీయూష్ కుమార్ ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అతిథిలుగా పాల్గొన్నారు. ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పై ఎగ్జిబిషన్ స్టాల్స్ సందర్శించగా, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను అతిథులతో, సభకు వచ్చిన ప్రజలతో కమిషనర్ హరిత చేయించారు. పీయూష్ కుమార్ మాట్లాడుతూ అర్హతగల

2లో

---- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ----

ఇంటి పట్టాలు మంజూరు

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులలో అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించగా జిల్లా సచివాలయం నుండి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్,చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, జిల్లా లాండ్స్ అండ్ సర్వే సహాయ సంచాలకులు గౌస్‌భాష, డిఐపిఆర్ఓ బి.పద్మజ,చిత్తూరు, గుడిపాల తహసీల్దార్లు మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూజిల్లాలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ 2023 సం.లో అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని, చిత్తూరు జిల్లాకు ఆన్ లైన్ ద్వారా ఇప్పటి వరకు 195 దరఖాస్తులు అందాయని, అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, కనీసం 5 సంవత్స రాలు జర్నలిస్టుగా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సం బంధాల శాఖ కమిషనర్ కార్యాలయ అధికారులు పరిశీలి ంచిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి ఇప్పటి వరకు 195 మంది జర్నలిస్టుల జాబితా జిల్లాకు అందించ న్నారు. తదుపరి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్‌గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా, డిఐపిఆర్ఓ కన్వీనర్ గా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ ఏర్పాటయిందని తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలి పారు. 2024 జనవరి 6వ తేదీతో ఆన్ లైన్ లో దరఖాస్తు కు గడువు ముగుస్తున్నందున జిల్లాలోని అర్హులైన జర్నలి స్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.కమిటీ సమావేశం అనంతరం చిత్తూరు ప్రెస్ క్లబ్ సెక్రెటరీ అశోక్ కుమార్, సభ్యులు, పాత్రికేయులు ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించిన అంశాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

యూనివర్సిటీ ఎన్ఎమ్ఆర్‌లను తక్షణమే రెగ్యులర్ చేయాలి

హెల్త్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఏడి బిల్డింగ్ వద్ద యూనివర్సిటీ ఎన్ఎమ్ఆర్‌ల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమా నికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ, గౌరవ అధ్యక్షులు విశ్వనాథం గారు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎన్.ఎం.ఆర్ గా పనిచేస్తున్నారని కానీ వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవడం వలన గానే రిటైర్మెంట్ అవు ఉన్నారని వాపోయారు. రిటైర్మెంట్ తర్వాత యూనివర్సిటీ నుండి ఎలాంటి ఆర్థిక పారితోషకం లేనందున వారి కుటుంబ పోషణ పిల్లల ను చదివించుకోలేక కుటుంబం గడపలేక చాలా దారుణంగా మారుతున్నదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేసే ఎన్ ఎమ్ ఆర్ లను టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని జీవో విడుదల చేసిన ఎస్వీ యూనివర్సిటీలో పాలక మండలి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. 650 మంది లను తక్షణమే యూనివర్సిటీ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని కోరారు. రిటైర్మెంట్ తర్వాత 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, మరియు యూనివర్సిటీ హెల్త్ సెంటర్లో ఉద్యోగస్తులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు అందడం లేదని, హెల్త్ సెంటర్ వద్ద సరైన ట్రీట్మెంట్ మందులు అందడం లేదని' సిబ్బంది కొరత ఉన్నదని యూనివర్సిటీలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని యూనివర్సిటీ పాలక మండలి విసి రిజిస్టర్ కలిసి యూనివర్సిటీలో ఉన్న అన్ని ఇబ్బందులను పూర్తి చేయాలని మరియు గతంలో ఉన్న విసి గారికి అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేసి వినత పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులకి

2లో

ప్రధాని ఆశయం

(మొదటి పేజీ తరువాయి) ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా చేపట్టామని అన్నారు. జనవరి 26 నాటికి ఈ కార్యక్రమం ముగియనున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి సాధనలో ముందున్నదని డిబిటి ద్వార సంక్షేమ పథకాలు, పించన్లు, స్కాలర్ షిప్పులు, యు పి ఐ చెల్లింపులు, రైతులకు ఆర్థిక సహాయం, ఆరోగ్యం , ఇళ్ళ నిర్మాణాలు వంటివి మారుమూల గ్రామాల అబ్దిదారులకు చేరాలన్న లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టడం జరుగుతున్నదని, అందరూ బాగుపడాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లాలో గత 25 నవంబరు 2023న ప్రారంభించి జిల్లాలోని 373 గ్రామపంచాయతీలు, తిరుపతి పట్టణములోని 21 డివిజన్ల యందు ఇప్పటి వరకు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో తిరుపతి జిల్లాలో 59,181 మంది ప్రజలు హెల్త్ క్యాంప్ లకు హాజరై ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారని, పి.ఎం. కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా 1,52,000 మంది రైతులకు, పీ.ఎం. ఫసల్ బీమా యోజన ద్వారా 512 మందికి, పీ.ఎం. ఉజ్వల యోజన పథకం ద్వారా 3,222 మంది, పీ.ఎం. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 12,88,301 ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య సేవలు 73,419 మంది లబ్ధి పొందారని వివరించారు. పీ.ఎం. పోషణ్ అభియాన్ పథకం ద్వారా ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు 1,33,579 మందికి పౌష్టిక ఆహారం అందిస్తున్నామని అన్నారు. పీ.ఎం. ఆవాస్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాలలో 5,170 మంది, పట్టణ ప్రాంతాలలో మరో 72,424 మంది లబ్ధిదారులకు శాశ్వత గృహాలు మంజూరు, పీ.ఎం.జన్ ధన్ యోజన పథకం ద్వారా 51,400 మందికి బ్యాంకు ఖాతాలు , 1,06,598 మందికి పీ.ఎం. ముద్ర లోన్ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.956 కోట్లు లబ్దిపొందారని తెలిపారు. పి.ఎం. సురక్ష బీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం, స్టాండప్ ఇండియా పథకం వంటి పథకాలు, పీ.ఎం.విశ్వకర్మ పథకం, జలజీవన మిషన్, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పథకం వంటివి అమృత్ పథకాలు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో విజయవంతంగా అమలు చేయబడుతున్నాయని వివరించారు. సభ అనంతరం ప్రధానమంత్రి మోడి యొక్క లైవ్ కార్యక్రమాన్ని ఎల్.ఇ.డీల ద్వారా ప్రజలతో కలిసి అధికారులు వీక్షించడం జరిగింది.

దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) అయిన ఆరుగురు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర దొంగలైన రమేష్, గోవిందరాజు, శ్రీనివాసులను, గవియప్ప, గణేష్ అశ్వత్ నారాయణ ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 30 లక్షలు విలువ గల 520 గ్రాముల బంగారు ఆభరణాలను 5 లక్షలు విలువ గల రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వీరిని విచారించగా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో రాత్రి సమయాలలో తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా ఎంచుకొని తాళాలు పగలుకొట్టి ఇళ్ళల్లోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడేవారని ఈ ముఠాకు నాయకుడైన రమేష్ కర్ణాటక, తమిళనాడు కేరళ రాష్ట్రాలలో బ్యాంకు దొంగతనాలకు పాల్పడేవాడని విచార ణలో తెలిందన్నారు. ఈ ముఠా దొంగతనం చేసిన తరువాత బంగారాన్ని రమేష్, శ్రీనివాసులు వారి వారి బందువులకు ఇచ్చి ముత్తూట్ ఫైనాన్సు అట్టిక గోల్డ్ కంపెనీ నందు అమ్మేసి సొమ్ము చేసుకునేవారని వివరించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న పలమనేర్ పోలీసులకు జిల్లా ఎస్పీ రివార్డును అందజేశారు.

తక్షణమే రెగ్యులర్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) 18 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్టర్ గారికి వినతి పత్రం ఇవ్వగా వారు స్పందిస్తూ యూనివర్సిటీ విసి తో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీయూసీ నాయకులు శ్రీరాములు, కే వై రాజా, శివ, రవి ,మహేంద్ర పద్మనాభరెడ్డి, ప్రమీలమ్మ యూనివర్సిటీ వర్కర్స్ రాజశేఖర్ ,సుధాకర్, జాన్ ,హేమగిరి ,వెంకటేష్ ,ప్రసాద్ ,మనికంట కాంట్రాక్ట్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 28న శ్రీవారి ప్రణయకలహ మహోత్సవం

శ్రీ వేంకటేశ్వరస్వామివారు తన దేవేరులతో కలిసి పాల్గొనే కలహ శృంగారభరితమైన ప్రణయ కలహ మహోత్సవం డిసెంబరు 28వ తేదీ గురువారం తిరుమలలో జరుగనుంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం 4 గంటలకు స్వామివారు, అమ్మవార్ల ఉత్సవమూర్తులు బంగారు పల్లకీలపై వేరువేరుగా వైభవోత్సవ మండపం నుండి ఊరేగింపుగా బయలుదేరి శ్రీ వరాహస్వామి ఆలయం వద్ద ఒకరికొకరు ఎదురేగుతారు. ఇక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల తరఫున వేరువేరుగా ఆళ్వారు దివ్యప్రబంధంలోని పాశురాలను స్తుతిస్తారు. ఆ తరువాత అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేసిన అనంతరం ఒకరిపై ఒకరు పూలబంతులను విసరడం, స్వామివారు పుష్పఘాతం నుండి తప్పించుకోవడం వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో ఈ ప్రణయకలహ మహోత్సవం నిర్వహిస్తారు.

పోరాటాన్ని ఉధృతం చేసిన అంగన్వాడీలు

తుమ్మలగుంటలో నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీ కార్యకర్తలు

తుడా చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆంధ్రప్రదేశ్ లో అంగన్వాడీలు పోరాటాన్ని ఉద్ధృతం చేశారు.ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమంతో ఆందోళనలను హోరెత్తించారు.ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ఇతర అంగన్వాడీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకూ సమ్మెను విరమించబోమని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజమ్మ స్పష్టం చేశారు.అంగన్వాడి సమ్మెలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బుధ వారం ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపు నిచ్చారు .అందులో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులు అడుగుతున్నది న్యాయమైన కోర్కెలని,అందులో ప్రధానమైనది జీతాల పెంపు అని అన్నారు.మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్ రెడ్డి మాట నిలబెట్టుకుంటారని నాలుగున్నర సంవత్సరాలు అంగన్వాడి టీచర్లు ఓపికగా ఎదురు చూశారని,ఇక ఫలితం లేదని రాష్ట్రంలో ఉన్న అన్ని సంఘాలు కలిసి అంగన్వాడీ కార్మికుల సమ్మెలోకి వెళ్లారని,15 రోజులు కావస్తున్న సమ్మె పరిష్కారానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపకపోవడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు.మంత్రులు,అధికారులు ఎన్నిసార్లు చర్చలు జరిపినా ప్రయోజనం లేదని నేరుగా జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపితే తప్ప సమస్య పరిష్కారం కాదన్నారు.14 రోజులపాటు శాంతియుత పోరాట కార్యక్రమాలతో సమ్మెను నిర్వహించారని,నేటి నుండి ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపు నిచ్చారని రేపటి నుండి మిలిటంట్ పోరాటాలకు శ్రీకారం చుడతారని అలాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో వద్దు అని ఆయన హితవు పలికారు.తరువాత తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు శ్రీరాములు,శివ ప్రమీల, నాగరాజమ్మ, సుజాత,రాజేశ్వరీ,నాగరాజమ్మ, ప్రియదర్శిని,వాణిశ్రీ పెద్ద ఎత్తున అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: ఎమ్మెల్యే భూమన

విశాలాంధ్ర – తిరుపతి: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నెహ్రూ మునిసిపల్ హైస్కూల్లో బుధవారం జగనన్న ఉచిత బైజూస్ ట్యాబ్ లను అందించే కార్యక్రమంలో టీటీడీ చైర్మెన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అందించగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను ఉజ్వలంగా తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో పాఠశాల విద్య మీదనే నాడు నేడు కింద 50 వేల కోట్ల రూపాయలు జగనన్న ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. తాను అధికారంలోకి వస్తే విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని, విద్యా విధానాల్లో సమూలంగా విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, పాఠశాల ప్రాంగణాలను ఆదర్శప్రా యంగా ఉండాలన్న దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి జగనన్న అని భూమన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యా యులు విద్యా బోధన చేయాలని, ఉత్తమ పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు తీర్చిదిద్దాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరిగింది జగనన్న పాలనలోనేనని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బసవ గీత, డిఈఓ రాజశేఖర్, ఎంఈఓలు భాలాజీ, నాయక్ పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- పులివెర్ల- కల్లూరు:-ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు కరస్పాండెంట్ పాలకూరి నాగేంద్ర తెలిపారు. పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లెలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ యల్లయ్య ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ ఆరోగ్య ంగా ఉండాలని ప్రపంచ స్థాయి అత్యుత్తమ వైద్య బృందం ఆస్టర్ నారా యణాద్రి, వాసన్ కేర్ కంటి ఆసుపత్రి వారిచే మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. మండలంలో సుమారు 150 మంది ప్రజలు వైద్య బృందం చే ద్యం చేయించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వైద్య సేవలు కాకుండా ప్రజా సంక్షేమానికి ప్రజా అవసరాలకు ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ఆరోగ్యవసాల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహిస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ ప్రేమ చంద్, భాను చంద్ర, వాసన్ కంటి ఆసుపత్రి బృందం ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మక ద్రోహి జగన్మోహన్ రెడ్డి

: నెలవల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర – తిరుపతి: పెళ్ళకూరు మండలంలోని చావాలి పంచాయతీ చమ్మడపాలెం ఎస్టీ కాలనీ నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నమ్మకద్రోహి జగన్మోహన్ రెడ్డి అని నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి సూళ్లూరుపేట నియోజకవర్గం లో అన్ని పంచాయతీల్లో తిరిగి విగ్రహ ప్రతిష్టకు స్థాపనకు కృషిచేసిన వ్యక్తిని నేను నాకు వెన్నుపోటు పొడిచి అవతల వారికి టికెట్ ఇవ్వడం జరిగింది. ఈ నమ్మకద్రోహం నాకు ఒక్కడికే కాదు ఎస్సీ ఎస్టీ బీసీలకు కూడా జరిగిందని ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ పథకాలను విచ్చేసిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని నెలవల పేర్కొన్నారు. చమ్మడపాలెం గ్రామానికి రోడ్డు మరియు సిసి రోడ్లు వేసిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలియజేశారు . జిల్లా ఉపాధ్యక్షులు ఏలూరు మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చెరువుల కట్టలను మరియు రోడ్ల నిర్మాణాలను అన్ని తెలుగుదేశం పార్టీలోనే చేసి ఉన్నాం కాబట్టి ఈరోజు తట్టెడి మట్ట కూడా వేయలేని పరిస్థితి జగన్ మోహన్ రెడ్డి అనే వేలూరు మురళీకృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, వట్టి కొండల శేఖర్ నాయుడు, దామోదర ప్రసాద్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, యుగంధర్, చంద్రయ్య, సిద్దల నాయుడు, సురేష్ నాయుడు, సురేష్, కృష్ణయ్య, ప్రసాద్ రాజు, ఐ టి డి పి శ్రీను, గోపాలకృష్ణ, వేలూరు రమణయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు గొప్ప వరం

--- చైర్మన్ అలీమ్ భాష ---

విశాలాంధ్ర - పుంగనూరు:- పట్టణంలోని నారాయణ స్కూల్ సమీపాన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష వైసీపీ పట్టణ అధ్యక్షులు గంగారపు జయరాం పాల్గొని ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ ఆడుదామా ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు ఒక గొప్ప వరం లాగా బావించవచ్చు అన్నారు ఈ క్రీడల్లో పాల్గొని క్రీడలు ఆడే క్రీడాకారులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండడంతోపాటు మానసిక వికాసాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు క్రీడల్లో రాణించే విద్యార్థులు రాబోయే పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉన్నత స్థానంలో నిలవడానికి అవకాశం ఉంటుందన్నారు క్రీడాకారులను గొప్పగా తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి క్రీడాకారులకు కావలసిన అన్ని కిట్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు క్రీడా స్ఫూర్తిని క్రీడాకారుల్లో నింపడం కోసం ఈ మహోత్తర కార్యక్రమాన్ని కాస్త ప్రభుత్వం తీసుకుని రావడం జరిగిందన్నారు క్రీడాకారులంతా పట్టణ ప్రాంతంలో జరిగే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధికారులు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికి చక్కటి వేదిక

ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర- పెద్దపంజాణి : క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికి చక్కటి వేదిక ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలని ఎంపీపీ రెడ్డెప్ప అన్నారు. మంగళవారం మండలంలోని రాయలపేట అప్పినపల్లి కోగిలేరు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించడానికి సచివాలయాల పరిధిలో ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా క్రీడలు నిర్వహిస్తున్నారని క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల స్థాయి జిల్లా రాష్ట్రస్థాయికి వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుష్మ కీర్తి మండల కన్వీనర్ బాగారెడ్డి సర్పంచులు రమేష్ బాబు అరుణ మునిరాజ ఎంపీటీసీ పరందామ నియోజకవర్గ స్థాయి స్పెషలాఫీసర్ గోవర్ధన్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం ఈవోపీఆర్డి శారదా దేవి పంచాయతీ కార్యదర్శులు మహేశ్వర్ గణపతి సుధాకర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

కుష్టు వ్యాధి రహిత సమాజం నిర్మిద్దాం

---- డాక్టర్ శివకుమార్ ----

విశాలాంధ్ర- తొట్టంబేడు: కుష్టు వ్యాధి రహిత సమాజం నిర్మిద్దామని కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివకుమార్ పిలుపునిచ్చారు. కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలలో భాగంగా కాసరం దళితవాడలో బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ... ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్షేత్ర స్థాయికి వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కుష్టు వ్యాధి సోకిన వారికి ఎండీటీ మందులు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ గౌరి, ఏఎన్ఎం దేవి, ఆశా కార్యకర్తలు చెంచులక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

----- నియోజకవర్గ ఇంచార్జి థామస్ -----

విశాలాంధ్ర-వెదురుకుప్పం: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాలన తోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని జీడి నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జ్ డా థామస్ అన్నారు.బుధవారం మండలంలోని తెట్టిగుండ్ల పల్లి,తోటకం పల్లి,దేవలం పేట,మనవర్తి కొత్తూరు,తెల్లగుండ్ల పల్లి,కొత్త ఇండ్లు,తదితర గ్రామాల్లో బాబు ష్యూరిటీ, ఇంటింటికి థామస్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి అరాచక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ని ఈ దఫా 2024 సార్వత్రిక ఎన్నికలలో చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. టిడిపి నాయకుల పై తప్పుడు కేసులు పెట్టి భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు.జీడి నెల్లూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యే,ఉపముఖ్యమంత్రి గా ఉన్న నారాయణ స్వామి పేరు ఉచ్చరించడానికి కూడా ఇష్టం లేదని,ఆయన కుటుంబ పాలన మీద ఉన్న ఆసక్తి ప్రజాసమస్యలపై లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి,ఎన్ఆర్ఐ నియోజకవర్గ కోఆర్డినేటర్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్,రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్రా రెడ్డి,క్లస్టర్ ఇంఛార్జీలు మోహన్ మురళి, చెంగల్రాయ రెడ్డి,బాబు రెడ్డి,మోహన్ యాదవ్,యుగుందర్,వెంకటాద్రి నాయుడు,రజనీకాంత్, వరాలు,తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర వృక్షాలకు పూజ చేసిన శ్రీధర్ దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి బి. శ్రీధర్ దంపతులు ధనుర్మాస పూజల కోసం శ్రీకాళహస్తికి విచ్చేసి హోటల్ ఎంజీఎం గ్రాండ్ వెనుక వైపు తోటలో ఉన్న రుద్రాక్ష, బిల్వపత్ర, ఉసిరి చెట్లకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు మరియు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తో కలిసి బుధవారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి శ్రీకాళహస్తిలో ప్రత్యేకత కలిగిన కలంకారీ శాలువాతో సత్కరించి రుద్రాక్ష చెట్లతో సేకరించిన పండ్లు నుంచి తయారైన 36 రుద్రాక్షలతో కూడిన మాలను అందజేశారు. శ్రీధర్ ఐఏఎస్ దంపతులు మాట్లాడుతూ శైవ క్షేత్రంలో ఇలాంటి అరుదైన వృక్షాలు ఒకే చోట ఉండడం వాటిని నాటి పోషించి శివ భక్తులకు పూజించే భాగ్యం కలిగించిన ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

టిడిపి కార్యకర్త కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని పీఎంకే తాండా పంచాయితీ కి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త కృష్ణానాయక్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త మునిరత్నం మండల తెదేపా అధ్యక్షుడు ఆనందరెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి తదితరులు మృతదేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల నగదును అందజేశారు కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో సీతాపతి రామకృష్ణప్ప చలపతి పత్ర నారాయణాచారి చిన్నికృష్ణ విజయ్ కుమార్ రెడ్డి ఆదిల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి స్వామివారిని పుష్పాలతో ప్రత్యే కంగా అలంకరించి అర్చన, పూజలు జరిపి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమంలో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

జేసీ శుభం బన్సల్‌ను కలిసిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. బుధ వారం జేసీ కార్యాలయంలో ఆయ న్ను కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలపై సంభాషించారు.ఇటీవల వెంకటపతి నగర్‌లో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యను పరిష్కరించి పేదలకు పట్టాలు అందించిన అంశాన్ని ప్రస్తావించారు.అలాగే ఇటీవల మంగళం పరిధిలో అర్హులకు పట్టాలు అందించే విషయమై చర్చించారు .రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో చేపట్టిన బృహత్తర కార్యక్రమం అని.. మంగళంలో అర్హులకు అందించే పట్టాల పంపిణీ ప్రక్రియను వేడుకగా నిర్వహిద్దామని జేసీ కి తెలియజేశారు.మోహిత్ రెడ్డి వెంట తిరుపతి రూరల్ మండలం వైస్ ఎంపీపీ విదుదల మాధవ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ మేట్లకు శిక్షణ

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని స్థానిక స్త్రీ శక్తి సమావేశ భవనంలో ఉపాధి హామీ పథకం పై శిక్షణ కార్యక్రమం ఏపీవో మృత్యుం జయ రావ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మేటు ఉపాధి హామీ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పనికి వచ్చిన ప్రతి వేతనాదరుడికి అవగాహనా కల్పించి వేతనం 272రూపాయలు తగ్గకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మేటు పై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పెరిమిడి, కాలగండ, ఊట్లపల్లి, నిండలి, సిద్ధగుంట, కోటంబేడు పంచాయతీ ల మేట్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఈసీ కరుణాకర్ రెడ్డి, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ నేతలు తమ సొంత నిధులతో గ్రామీణ ప్రాంత రోడ్డుకు మరమ్మతులు చేయించి తమ దాతృత్వం చాటుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మిచౌంగ్ తుఫానుతో తూర్పు మండలాల్లో భారీగా వర్షం కురిసిన సంగతి తెలిసిందే. ఈ వర్షాలకు రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. అయినా ఈ రోడ్ల మరమ్మతుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. శ్రీకాళహస్తి మండల పరిధిలోని సూరావారిపల్లె, యార్లపూడి రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి బాగా దెబ్బతింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు చాలా కష్టంగా మారింది. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు అధికారులకు మొర పెట్టుకున్నా వారు పట్టించుకోలేదు. నెల రోజులు దాటి పోయినా అధికారులు స్పందించక పోవడంతో స్థానికులు ఈ సమస్యను తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచనల మేరకు ఆ పార్టీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు, తాటిపర్తి ఈశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎక్స్కవేటరు, ట్రాక్టర్లు పెట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. దీంతో ఆ ప్రాంత వాసులు తెలుగుదేశం పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రేవిళ్ల రమేష్, స్థానిక నాయకులు చంద్రశేఖర్ నాయుడు, కె.రమేష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, మనోహర్, రఘునాయుడు, వెంకటరెడ్డి, జె.ఈశ్వర్ రెడ్డి, సుబ్రమణ్యం, గున్నయ్య, వెంకటసుబ్బయ్య, చంద్రయ్య, మునిరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

విశాలాంధ్ర- రామచంద్రాపురం: మండలంలోని నడవలూరు, సి.కాలేపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం తిరు పతి వారు బుధవారం ప్లేట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ 9 వేలు విలువచేసే 72 భోజన ప్లేట్లను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. ఈ ప్లేట్ల ను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి హేమచంద్ర కుమార్, జాలేశ్వర రావు, రవణప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్, జగన్నాథం పాల్గొన్నారు.

యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం 28, 29వ వార్డు సచివాలయ పరిధిలో గల పానగల్ జీకే రెడ్డి కాలనీ, బృందావన కాలనీ యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ... యువత చెడు మార్గం పట్టకుండా ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జ్ఞానాంబవారి మధు, రెడ్డిపల్లి మురళి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు తలపా దామోదరం రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఐతేపల్లి గ్రామంలో గడప గడపకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: మహానేత వైయస్ రాజశేఖ రరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ జాబితాను అం దించిన హర్షిత్ రెడ్డి. ప్రతి గడపలో ఆత్మీయ పలకరింపుతో మహిళలు స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలతో సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్న గ్రామంలోని పెద్దలు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఐతేపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేసినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కో కన్వీనర్గా కోదండపాణి

విశాలాంధ్ర - కార్వేటినగరం: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కో కన్వీనర్ కే.ఎం. కోదండపాణి మొదలియార్ను, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరీ, రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు గోపిశ్రీనివాస్లు ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కో కన్వీనర్ కోదండపాణి మాట్లాడుతూ తాను పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి తమకు రాష్ట్ర స్థాయిలో స్థానం కల్పించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరికీ, రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు గోపిశ్రీనివాస్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు జగదీష్నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మరింత భాధ్యత పెరిగిందని పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తానన్నారు.

జనంతో మమేకం.. అంతటా బ్రహ్మరథం

రూ.7.50కోట్లతో ఐతేపల్లి అభివృద్ధి.

అన్నయ్య విజయం కోసం గడపగడపకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: "జగనన్న సంక్షేమ జాబితాను చేత బట్టి తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ.. తన అన్నయ్య విజయం కోసం ఊరూరా తిరుగుతున్నారు ఎమ్మెల్యే చెవిరెడ్డి బిడ్డ హర్షిత్రెడ్డి. పేదవులపై నిత్యం చెరగని చిరునవ్వుతో ప్రజలతో మమేకమై ముందుకు నడిచే చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ప్రతి ఇంటా ఆత్మీయ పలకరింపు, హారతులు అందుతున్నాయి. కష్టాలు చెప్పుకునే వారికి ఓదార్పు కల్పిస్తూ, అన్నదాతలకు భరోసా కల్పిస్తూ, చిన్నారులతో చిరునవ్వులు చిందిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారు. ప్రతి పల్లె, ప్రతి వీధి, ప్రతి ఇల్లు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి స్వాగతం పలుకుతుండగా జనంతో మమేకమైన హర్షిత్ రెడ్డి జగనన్న సంక్షేమ జాబితాను చేతికి ఇచ్చి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. జనం బాధలు వింటూ ఎంత అభివృద్ధి చేసినా ఇంకా చేయాల్సిన పనులు ఎంతో ఉంటుందని దానిని కూడా పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చి దగ్గరయ్యారు. ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపడంతో జనం ఆయన వెంటే నడిచేలా చేసుకున్నారు."చంద్రగిరి మండలం ఐతేపల్లి పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి గడపలో మహిళలు హారతి పట్టి స్వాగతిస్తుండుగా గ్రామ శివార్లలో అభిమానులు, పార్టీ నేతలు గుమ్మడికాయలు, టెంకాయలతో దిష్టి తీసి తమ అభిమానాన్ని చాటారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల జాబితాను వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు చేతబట్టుకుని వెంట నడవగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా ? అంటూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లబ్ధిదారులను ఆరా తీశారు. చివరగా ఐతేపల్లి పరిధిలోని అన్ని గ్రామాల్లో రూ.7.50 కోట్ల మేర నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని హర్షిత్ రెడ్డి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగరాల సర్పంచ్ బాస్కర్ రెడ్డి, దేవా రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - పాకాల : ప్రభుత్వ మద్యం దుకాణాలలో మద్యం అమ్మకాలలో అక్ర మాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్పె క్టర్ రామకృష్ణ శాస్త్రి తెలిపారు. బుధవారం మండలంలోని పాకాల, దామలచెరువు ల లోని ప్రభుత్వ మద్యం దుకాణాలను రామకృష్ణ శాస్త్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు ,డిపో ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాలతో తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. మద్యం దుకాణాలలో అమ్మకాల పూర్తి బాధ్యత సూపర్ వైజర్లదేనన్నారు. కొంతమంది సూపర్వైజర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అమ్మ కాలలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అందుకే తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు ప్రతి దుకాణంలోని అమ్మకాలను, నిల్వగల స్టాకును నిశితంగా పరిశీలించారు . ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారులు నాగరాజ, లోకనాథం పాల్గొన్నారు.

మండల యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఢిల్లీబాబురెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండల యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా నెలవాయి ఢిల్లీ బాబు రెడ్డి నీ జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ నియమిస్తూ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తానని అదేవిధంగా డాక్టర్ థామస్ గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఆర్కే పేట పంచాయతీలు టిడిపికి ఎక్కువ ఓట్లు వచ్చేలా శ్రమిస్తానన్నారు . ఆర్కె విబి పేట గ్రామానికి చెందిన వ్యక్తి అన్నారు. ఢిల్లీ బాబు రెడ్డి నియామకం పట్ల మండలంలోని టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆడుదాం ఆంధ్ర కబడ్డీ విజేతగా దుర్గ సముద్రం

విశాలాంధ్ర - చౌడేపల్లి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చాలా ఉన్నత పాఠశాలలో జరిగిన కబడ్డీ పోటీల్లో దుర్గ సముద్రం విజేతగా నిలచింది పోటీలకు 8 జట్లు పాల్గొనగా దురద సముద్రం జట్టు అన్ని ఫార్మేట్లోనూ చక్కగా రాణించి విజేతగా నిలచింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి ఎంపీడీవో సుధాకర్ ఆడుదాం ఆంధ్ర కార్యనిర్వాహక అధికార సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ తలపెట్టిన సమ్మె 8వ రోజుకు చేరుకుంది . ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ఖాళీ గిన్నెలతో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. హెచ్ఆర్ పాలసీ తో కూడినా రెగ్యులరైజ్ చేయాలని ,సమాన పనికి సమాన వేతనము ఇవ్వాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు విల్వనాధం, శ్రీనివాసులు, ప్రకాష్, కృష్ణమూర్తి, గీత, యమునా,శరత్‌బాబు దేవరాజ్ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు మకర తోరణం విరాళం

విశాలాంధ్ర - చౌడేపల్లి : ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి పోదాక వెండి మకర తోరణాన్ని అందించారు బుధవారం ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి లకు బెంగళూరుకు చెందిన ఎస్ సంజీవ్ అనే భక్తుడు రూ 12 లక్షల విలువ చేయు వెండి మకర తోరణాన్ని విరాళంగా అందించారు. దాతతో పాటు అతని కుటుంబ సభ్యులను సాధారణంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన భాగ్యం తర్వాత పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి మండలంలోని పంచాయితీ కేంద్రం పుదీపట్లలో ఉన్న వైష్ణవి దేవి ఆలయంలో బుధ వారం విశేష పూజలు జరిగాయి ఆలయ నిర్మాణకర్త వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుడు షణ్ముఖ స్వామిచే ఉదయాన్నే మహాదేవి అభయాంజనేయ స్వామి నాగ భైరవ స్వామి లకు విశేష అభిషేకం అలంకరణచేశారు ఈనెల 29న ఆలయంలో శాంతి హెూమం గణపతి పూజ సువాసీని పూజ సుమంగళి వ్రతం కుంకుమార్చన వంటి కార్యక్రమాలు జరు గుతాయని భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వినోద్ కుమార్ రెడ్డి కోరారు.

యువతను క్రీడల్లో ప్రోత్సాహించేందుకే పోటీలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: యువతను క్రీడల్లో ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆడుద్దాం... ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొటార్వేడులో సర్పంచ్ శీలారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడుద్దాం.. ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత చదువుల్లోనే కాకుండా క్రీడల్లోను ముందుండాలని ప్రభుత్వం యువతను ప్రోత్సాహిస్తోందన్నారు. ఆడుద్దాం.. ఆంధ్ర క్రీడా పోటీల వల్ల గ్రామాల్లో క్రీడా సంభరాలు సంతరించుకుందన్నారు. ముందుగా గోపిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బెలూన్లు ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అలాగే క్రీడాకారులతో ఎంపీపీ క్రికెట్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ క న్వీనర్ ధనంజయవర్మ, సురేష్, అంకయ్య, ఎంపీడీవో మోహనమురళీ, ప్రత్యేక అధికారి త్రిశూల్, వీఆర్వో బాబురెడ్డి, కార్యదర్శి వాణి,శేషాద్రి. పలువురు పాల్గొన్నారు.

అడుదాం ఆంధ్ర కు హాజరైన ఆర్డీవో

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు గ్రామంలో బుధవారం నాడు పాఠశాల ఆటస్థలం లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అడుదాం.ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ ఆటల ను సర్పంచ్ మసూద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్.డి.ఓ.మనోజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన క్రికెట్ ఆట స్థలం లో ఉన్న క్రీడాకారులు తో కరచాలనం చేసిన అనంతరం క్రికెట్ జట్టు లో బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించారు.క్రీడాకారులు కు తగిన సూచనలు చేశారు. అయన మాట్లాడుతూ విద్యార్థుల కు విద్యతో పాటు శారీరకంగా ను ,ఉల్లాసంగా ను అలాగే జ్ఞానం కోసం ఆటల పోటీలు అవసరం అని అన్నారు.అనంతరం ఆయనను సర్పంచ్ మసూద్ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి ,ఎం.డి.ఓ.నాగరాజు కార్యదర్శి జయశంకర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాబు సభ ఏర్పాట్లను పరిశీలించిన నేతలు

విశాలాంధ్ర - రామకుప్పం : తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఈ నెల 29 న శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద బహిరంగ సభ నిర్వహించి మండల ప్రజలనుద్దేశించి ప్రసంగించనుండడంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం తెదేపా నాయకులు పరిశీలించారు అనంతరం పార్టీ కార్యాలయంలో స్థానిక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేసి బాబు పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్, తెలుగు దేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కర్త మునిరత్నం, మండల తెదేపా అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి, చలపతి, చిన్నికృష్ణ, పత్ర నారాయణాచారి, విజయ్ కుమార్ రెడ్డి, నియాజ్ అహ్మద్, ఆదిల్ బాషా, మంజునాథ్, బాలు, సతీష్, సురేష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆర్పీల సంఘం ఏర్పాటు, సమస్యల పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నందు పనిచేస్తున్న ఆర్పీలను ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శికే రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు డ్వాక్రా సంఘాల కార్యాలయం నందు జాన్ అధ్యక్షతన ఆర్పీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శికే రాధాకృష్ణం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలలో కొన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అతి దగ్గరగా చేరవేస్తున్న ఆర్పీలను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని మెప్మా ఆర్ పి లకు ఉద్యోగ భద్రత, సౌకర్యం కల్పించాలని,తో పాటు కనీస వేతనాలు,వ్యక్తిగత ఖాతలలో జీతాలను జమచేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి కోరారు.ప్రధానంగా ఆర్పీలు ఇబ్బంది పడుతున్న వయో పరిమితి తిసివేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు యస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి లు శివకుమార్,బాలకృష్ణ, మహేంద్ర, బాలాజీ,మునేంద్ర, సుమతి, కార్తీక, సుజాత, శ్రీదేవి, ధనలక్ష్మి, అంజలి, ద్రాక్షాయని మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

శరత్ సాహిత్య అధ్యయనం నేటి తరానికి అవసరం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో వక్తల ఉద్ఘాటన "మానవుల మరణం నన్ను అంతగా బాధించదు. కానీ మానవ విలువల మరణం నన్ను అత్యంతగా బాధిస్తుంది" అని ప్రకటించిన శరత్ సాహిత్యం బెంగాల్ సమాజాన్నే కాదు, దేశం మొత్తాన్ని ఆలోచింపచేసింది. ఫ్యూడల్ కట్టుబాట్లు బలంగా ఉన్న కాలంలో, స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో శరత్ సాహిత్యం వచ్చింది. అలాంటి సాహిత్యాన్ని నేటికీ ఎందుకు చదవాలన్న ప్రశ్న ఉదయిస్తున్న నేపథ్యంలో శరత్ సాహిత్యంపై మంచి విశ్లేషణ ఇప్పుడు మన ముందుకు వచ్చింది. సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా(కమ్యూనిస్టు)(ఎస్ యుసిఐ(సి) ప్రధాన కార్యదర్శి ప్రవాష్ ఘోష్ రాసిన 'శరత్ సాహిత్యాన్ని నేటికి అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఏమిటి?' అన్న పుస్తకాన్ని తిరుపతి అంబేద్కర్ భవన్ లో సీనియర్ జర్నలిస్టు శ్రీ ఎ. రాఘవ శర్మ ఆవిష్కరించారు. 2013లో బెంగాలీ భాషలో శ్రీ ప్రవాష్ ఘోష్ ఇచ్చిన ప్రసంగాన్ని ఒక పుస్తకంగా 2014లో అచ్చువేయగా, అది 2017లో ఇంగ్లీషులోకి అనువాదమై, ఇప్పుడు తెలుగులోకి వచ్చింది. ఈ పుస్తక ఆవిష్కరణ సభ జైభీమ్ గ్రంథాలయ నిర్వాహకులు కాళయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సభలో రాఘవ శర్మతో పాటు (ఎస్ యుసిఐ(సి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్రీ ఎస్.గోవిందరాజులు, ప్రముఖ రచయిత సాకం నాగరాజు, రిటైర్డ్ జిల్లా జడ్జి పి.గుర్రప్ప, ఎస్వీ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ డి.గోవిందులు ప్రసంగించారు. "పంతొమ్మిదవ శతాబ్దంలో ఉన్న ఫ్యూడల్ సమాజంలో స్త్రీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. సతీసహగమనం, బాల్యవివాహాలు, నిర్బంధ వైధవ్యం వంటి దురాచారాలతో పాటు వితంతు పునర్వివాహాలకు అవకాశం లేదు. పాత సమాజం నుంచి ఆధునిక సమాజంలోకి మారడానికి పెనుగులాడుతున్న కాలం అది. అలాంటి సమయంలో రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్ వంటి సంఘ సంస్కర్తలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేశారు. ఈ సంధి దశలో బంకిం చంద్ర చటర్జీ రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్ బాబు వంటి ముగ్గురు మహారచయితలు ఉద్భవించారు. మతవిశ్వాసాలున్న బంకించంద్ర చటర్జీ పాత సమాజంలోని మంచిని పునరుద్ధరించాలని తపించాడు. రవీంద్రుడు మార్మికతతో అద్భుత నైపుణ్యం కల కవిత్వాన్ని సృష్టించాడు. పీడితుల పట్ల, ముఖ్యంగా స్త్రీల పట్ల దుస్థితిని చిత్రీకరించిన శరత్ అద్భుత సాహిత్య సృష్టి చేశాడు. తండ్రి మరణంతో దారుణమైన దారిద్ర్యాన్ని చవిచూసిన శరత్ చదువు మానేసి కుటుంబ పోషణ కోసం రంగూన్ వెళ్ళాడు. అతి చిన్న వయసులోనే అక్కడి నుంచే చాలా కథలు, నవలలు రాశాడు. రంగూన్ నుంచి తిరిగి వచ్చాక స్వాతంత్ర్యోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. స్వాతంత్ర్య పోరాటంలో శాంతియుత మార్గాన్ని అనుసరించిన ఇటు గాంధీజీతో, అటు సాయుధ పోరాట మార్గాన్ని అనుసరించిన విప్లవ కారులతోను శరత్ సన్నిహితంగా మెలిగినప్పటికీ విప్లవ పంథానే సరైనదని చాటి చెబుతూ " స్వాతంత్ర్యం సైనికుల ద్వారా మాత్రమే సిద్ధిస్తుంది. సాలెపురుగుల వల్ల కాదని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని ప్రకటించాడు. ఆరోజుల్లో శరత్ సాహిత్యాన్ని చాలా రహస్యంగా చదివేవారు. 'మహేశుడు' అన్న చిన్న కథలోని కరుణ రసం పాఠకులకు కంటతడి పెట్టిస్తుంది. బడిదీది, దేవదాసు, చరిత్రహీనులు, శేష ప్రశ్న, ఫతేర్ ధాభి(భారతి) వంటి అనేక అద్భుతమైన నవలలు రాశాడు. నోబెల్ బహుమతి రావలసిన 'శేష ప్రశ్న' నవల అని ఎంఎన్ రాయ్ కొనియాడారు. విప్లవ తిరుగుబాటును ప్రేరేపిస్తుందని 'ఫతేర్ ధాభి'(భారతి)ని బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధాన్ని ఖండించమని రవీంద్రనాథ్ ఠాగూర్ ను శరత్ కోరినప్పటికీ, రవీంద్రుడు ఖండించ లేదు. శరత్ పైన రష్యాలో జరిగిన బోల్షెవిక్ విప్లవ ప్రభావం బలంగా ఉంది. శరత్ జీవించిన కాలం నాటి ఫ్యూడల్ సమాజం ఇప్పుడు లేకపోయినా, నేటి పెట్టుబడిదారీ వ్యవస్థలో దోపిడీ, పీడన, అణచివేతలతో పాటుగా ఫ్యూడల్ అవశేషాల ప్రభావం కూడా మత ఆచారాల, కట్టుబాట్లు సరికొత్త రూపాలలో ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఆ కాలంలోనే "అన్ని మతాలూ అసత్యాలే. అనాగరిక కాలపు మూఢ విశ్వాసాలే" అని శరత్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో ఉత్తమసాహిత్యం ఉంటేనే సమాజం బాగుపడుతుంది." అని వక్తలు శరత్ సాహిత్యాన్ని, ఆయన జీవితాన్ని మననం చేసుకున్నారు. రచయిత జీవించిన కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అతని రచనలను విశ్లేషించాలని విమర్శకులకు వక్తలు హితవుపలికారు. "ప్రపంచ మానవాళితో కలిసిపోతున్న సమయంలో ఒకరి అస్తిత్వాన్ని కోల్పోతే తప్పేమిటి" అన్న శరత్ మాటలను వక్తలు గుర్తు చేశారు. ఈ సభలో ఆచార్య చక్రవర్తి రాఘవన్, ఏ.ఎన్. పరమేశ్వరరావు, కుమార్ రెడ్డి, నిర్మల, ముషీర్ అహ్మద్ తమ స్పందనలు తెలియజేశారు.

బకాయిల సాధనకై యుటిఎఫ్ పోరుబాట

విశాలాంధ్ర - నాయుడుపేట: ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బుధవారం నాయుడుపేట ఎమ్మార్వో కార్యాలయం నిరసనకార్యక్రమం చేపట్టారు.అనంతరంఎమ్మార్వో మాగర్ల రాజేంద్రకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ కోర్కెలకోసం కాదు, బకాయిల సాధనకై పోరుబాట పట్టామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగాతాను అధికారంలోకి వస్తే ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు మెరుగైన పి.ఆర్.సి సకాలంలో డి.ఏలు విడుదల చేస్తామని మాట ఇచ్చి,నేడు అందుకు విభిన్నంగా కనీసం ఒకటో తేదీన కూడా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల 17వ తేదీ వరకు జీతాల కోసం,పెన్షన్ల కోసంఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆగ స్టు 24వ తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమా వేశంలో సెప్టెంబర్ 2023 నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘం ఆర్థిక శాఖ అధికారులు ఇచ్చిన హామీ లు ఈనాటికి నెరవేరలేదన్నారు. ఫలితంగా 18 వేలకోట్లకు పైగా ఆర్థిక బకాయిలు ఉద్యోగులకు చెల్లించవలసి వస్తుందని తెలిపా రు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన 18,096 కోట్ల రూపా యల బకాయిలు విడుదల చేయాలని,ప్రతి నెల ఉద్యోగుల కు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని కోరారు.ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సి లర్ రామ్మూర్తి రాజు,జిల్లా కార్య దర్శి హరిబాబు,నాయుడుపేట అధ్యక్ష ప్రధాన,కార్యదర్శులు సుబ్బారావు,గోవర్ధన్ రెడ్డి, పెళ్ల కూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుశివ ప్రసాద్,వాసు ఓజిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు,ప్రభు దాస్ యుటిఎఫ్ నాయకులు చిరంజీవి, గురునాథమ్, స్నేహలత భువనేశ్వరి, శైలజ, హిమబిందు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

సినిమాను ఆపకపోతే వర్మ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు త్యాగరాజు



విశాలాంధ్ర - పలమనేరు : ఓ సీఎం కు మద్దతుగా ఇంకో డైరెక్టర్ సినిమా తీశారు. వ్యూహం సినిమాలో చంద్రబాబు,లోకేష్ మరియు పవన్ కళ్యాణ్ గారిని కించపరిచే విధంగా చిత్రీకరించడం తెలుగు ప్రజలకు అవమానకరం. వర్మకి అంత సరదాగా ఉంటే జగన్ నీచ సంస్కృతి మీద సినిమా తీసుకో అప్పుడు ప్రజలు హర్షిస్తారు. వ్యూహం సినిమాను ఆపకపోతే సైకో వర్మ కార్యాలయం ఇంటిని ముట్టడిస్తామని టీఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు త్యాగరాజు టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మురళి పలమనేరు పట్టణ అధ్యక్షులు నదీమ్ తెలిపారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన గిరి రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి లాంచనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంకు సంబంధించి బత్తులవల్లం సచివాలయం పరిధిలోని క్రీడా మైదానంలో ప్రారంభించారు మండల తాసిల్దారి గౌరీ శంకర్ మరియు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో జిల్లాస్థాయిలో ఈ యొక్క కార్యక్రమం ఉంటుందని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది క్రీడలతో పాటు మానసిక వికాసం శరీరధారుఢ్యం తో పాటు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే దిశగా ఈ యొక్క కార్యక్రమం జరుగుతుందని తెలియచేశారు. మొదట గిరి రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.రావకండ్రిగ క్రికెట్ జట్టు మీద బత్తలవల్లం క్రికెట్ జట్టు సంచలన విజయం సాధించింది. తడ ఢిల్లీ సొంతగడ్డపై 63 పరుగుల లోపు ఆలౌట్ చేసి.. అది 63 పురుగులతో బత్తలవల్లం క్రికెట్ జట్టు విజయాన్ని నమోదు చేసింది. ఆడుదాం ఆంధ్ర లో భాగంగా బత్తలవల్లం వేదికగా జరిగిన మ్యాచ్ లో 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 63 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బత్తలవల్లం క్రికెట్ జట్టు 5.3ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించింది. ఓపెనర్ ప్రభాకర్ ఆరంభంలోనే రిటైర్డ్ హార్ట్ గా వెనుదిరిగిన .తడ. ఢిల్లీ కొరిడి. వెంకటేష్ భారీ భాగస్వామ్యంతో బత్తలవల్లం జుట్టుకు విజయాన్ని అందించారు. తడ ఢిల్లీ 41పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిస్తే, కొరిడి , వెంకటేష్ 4 పరుగులు చేసాడు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం రాజు పి ఈ టి ఉపాధ్యాయులు కుమారు, ముద్దుకృష్ణ మహేష్ , మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు సంబంధిత అధికారులు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బిజెపి జండా అవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి నగరంలో పడమర మండలం బిజెపి అధ్యక్షులు సుబ్బు యాదవ్ పార్టీ జండాను అవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి టిడి వరప్రసాద్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్, రావడం బిజెపి జరిగినది.ఈ సందర్భంగా బిజెపి అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి టి డి వర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర పిలుపుమేరకు బిజెపి బూత్ కమిటీ నుంచి నగరం ,జిల్లా కమిటీల వరకు అన్ని మండలాల్లో బూతు స్థాయిలో పార్టీ జండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పడమర మండలం అధ్యక్షులు సుబ్బు యాదవ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నగంటి భాస్కర్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి టిడి వరప్రసాద్, బిజెపి సాంస్కృత విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కొండేటి ప్రేమ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్,జిల్లా మాజీ కన్వీనర్ గంధం వెంకటముని, తిరుపతి అసెంబ్లీ కో కన్వీనర్ నాధముని రెడ్డి,మరియు బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి సైకిల్ షాప్ శ్రీనివాసులు ఆటోమొని తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశానికి రూపా అధ్యక్షత వహించింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోదండయ్య ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మరై పాల్గొని మాట్లాడుతూ సుమారు 50 పైసలు 50 వేల పైచిలుకు ఆశా కార్మికులు పనిచేయుచున్నారు వీళ్లకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. అనేక సందర్భాల్లో ఆశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వము దృష్టికి అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించడంలోపరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ఆశాలకు లీవులు లేవు. 24 గంటలు పని చేస్తూ పని ఒత్తిడి భారంతో అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు గ్రామాల్లో ప్రజల్ని రక్షిస్తూ గర్భవతులను వారు డెలివరీ అయ్యేంతవరకు నిరంతరం వాళ్ళని పర్యవేక్షిస్తూ ఉన్న ప్రజలందరికీ వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ అనేక సర్వేలు నిర్వహిస్తూ పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికైనా ఆశలకు పనిభారం తగ్గించి ప్రభుత్వం ఇచ్చిన 2 జి సెల్ ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదు. ఫైవ్ జి సెల్ ఫోన్లు ఇవ్వాలని, అదేవిధంగా ఆశాలకు నాణ్యమైన యూనిఫామ్ ఇచ్చి వారాంతపు సెలవులు ఇవ్వాలని మేటర్నిటీ లీవులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఆశా సమస్యలు పరిష్కరించకపోతే దసలవారీగా ఉద్యమం చేపడుతామని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై, ఏఐటీయూసీ పట్టణ నాయకులు నగోమి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శీబా హంస విజయలక్ష్మి మాణిక్యమ్మ భువనేశ్వరి రూప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వెండి ఆభరణాలు వితరణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయానికి వెండి కర్ణ పత్రములు,కిరీటాన్ని ఓ శివ భక్తుడు వితరణ చేశారు.బుధవారం తమిళనాడు సేలం సేవాపేట ప్రాంతానికి చెందిన కేవిల్ నందగోపాల్ వారి కుటుంబ సభ్యులతో పల్లికొండ స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ నేపథ్యంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డిని కలిసి దాత నందగోపాల్ ఆలయంలోని శ్రీసర్వ మంగళ దేవి అమ్మవారికి ఒక లక్ష 90 వేల రూపాయలు విలువ చేసి 2427 గ్రాముల వెండి కిరీటం,కర్ణ పత్రములను కానుకగా ఇవ్వడం జరిగింది.ఈ క్రమంలో వెండి కిరీటాన్ని వితరణ చేసిన దాత నందగోపాల్ వారి కుటుంబ సభ్యులను చైర్మన్ బాలాజీ రెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదలను అందించారు. ఈ కార్యక్రమములో ఆలయ పాలకమండలి సభ్యులు మునివేలు, మంజులఉమాపతి,ఆలయ అర్చకులు కార్తికేశన్,సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలను వెలికి తీయడానికే ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - పెద్దపంజాణి : క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికి చక్కటి వేదిక ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలని ఎంపీపీ రెడ్డెప్ప అన్నారు. మంగళవారం మండలంలోని రాయలపేట అప్పినపల్లి కోగిలేరు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించడానికి సచివాలయాల పరిధిలో ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా క్రీడలు నిర్వహిస్తున్నారని క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల స్థాయి జిల్లా రాష్ట్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుష్మ కీర్తి మండల కన్వీనర్ బాగారెడ్డి సర్పంచులు రమేష్ బాబు, అరుణ మునిరాజ, ఎంపీటీసీ పరంధామ నియోజకవర్గ స్థాయి స్పెషలాఫీసర్ గోవర్ధన్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం ఈవోపీఆర్డి శారదా దేవి పంచాయతీ కార్యదర్శులు మహేశ్వర్ గణపతి సుధాకర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుండి ధరలను సవరించనున్న పియాజియో

విశాలాంధ్ర - తిరుపతి : పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటాలియన్ ఆటో దిగ్గజం పియాజియో గ్రూప్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ, భారతదేశంలోని ప్రముఖ చిన్న వాణిజ్య వాహనాల తయారీ సంస్థ, వారి ఆపె బ్రాండ్ 3-వీలర్ అంతర్గత దహన యంత్రాల వాహనాల ధరలను 1 జనవరి 2024 నుండి సవరించడానికి సిద్ధంగా ఉందనీ సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. డీజిల్, సీఎన్జి, ఎల్ పీ జీ, పెట్రోల్ వేరియంట్లలో కార్గో మరియు ప్యాసింజర్ ఆపై వాహనాలకు ప్రామాణిక ధర సవరణ వర్తిస్తుందన్నారు. భారతదేశం అంతటా ప్రస్తుత ఎక్స్-షోరూమ్లలో ధర పెరుగుదల 6000 వరకు ఉంటుందన్నారు. ఈ పండుగ సీజన్లో మా 3-వీలర్లకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. ఎందుకంటే రిటైల్లో 38 శాతం పెరుగుదలను చూశామన్నారు. 2023 సంవత్సరం ముగింపుకి వచ్చేసింది, కాబట్టి కస్టమర్లు భారతదేశంలో తమ సమీప పియాజియో డీలర్షిప్కి వెళ్లి, 31 డిసెంబర్ 2023 లోపు వారి ఎంపిక ఆపై కోసం అందుబాటులో ఉన్న ఉత్తమమైన మరియు తక్కువ ధరలను పొందాలనీ వివరించారు.

ఎనిమిదేళ్ళ తర్వాత ఇంద్రమళ్లీ మీ జీ సినిమాలులో

విశాలాంధ్ర - తిరుపతి: సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుందన్నారు.ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్రసేనా రెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుందన్నారు. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృత్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందిందన్నారు. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకుందనీ, ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.

క్షురకులకు కనీసవేతనం పెంచడం అభినందనీయం

-వంకీపురం పవన్

విశాలాంధ్ర - తిరుపతి : మంగళవారం జరిగిన పాలకమండలి సమావేశంలో తిరుమల కళ్యాణకట్టలో కొన్ని సంవత్సరాలుగా పీస్ రేట్ పని చేస్తున్న క్షురకులకు నెలకు 20 వేల రూపాయల కనీస వేతనం అందించాలని మరియు,ప్రతి ఏటా 3% ఇంక్రిమెంట్ ఇవ్వాలని సాహసోపేత నిర్ణయం తీసుకొన్ని సుమారు 850 కుటుంబాలకు ఎంతో మేలు చేసినందుకు తి.తి.దే పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి,కార్యనిర్వాహనాధికారి వి.ధర్మారెడ్డి నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ పాలకమండలి సభ్యులు సిద్దవటం యానాదయ్య మరియు పాలకమండలి సభ్యులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము.అలాగే సోమవారం రోజున జరిగినటువంటి ధర్మప్రచార పరిషత్ సమావేశంలో ఈసీ మెంబర్ హోదాలో తి.తి.దే బోర్డు మెంబర్ సిద్దవటం యానాదయ్య పాల్గొని తిరుమలలో వేద నీరాజనం లాగా వేదంతో సమానమైన నాదంని కూడా గుర్తించి తిరుమలలో అన్నమయ్య జయంతి మరియు వర్ధంతి సందర్భంగా నాదనీరాజనం పేరుతో కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్యక్రమం లో వాయిద్య కళాకారులు పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని తెలియజేయడం జరిగింది, రాబోయే రోజుల్లో నాదనీరాజనం కార్యక్రమం కూడా తిరుమలలో నిర్వహిస్తామని నిర్ణయం తీసుకున్నారు.తద్వారా సంగీత కళాకారులు నాదనీరాజనం లో పాల్గొనేందుకు నాయిబ్రాహ్మణులకు గౌరవం దక్కుతుంది.తి.తి.దే పాలకమండలి సభ్యులుగా శ్రీ సిద్దవటం యానాదయ్య గారు నాయి బ్రాహ్మణులకు చేస్తున్న మంచిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము.

సత్యవేడు హౌసింగ్ శాఖలో సిమెంట్ బస్తాలు మాయం

ఈఈ మోహన్ రావు తనిఖీలలో బట్టబయలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు హౌసింగ్ శాఖలో మూడు లక్షల 78 వేల రూపాయల విలువచేసే 1400 సిమెంట్ బస్తాలు మాయమయ్యాయి.గూడూరు హౌసింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు బుధవారం నిర్వహించిన తనిఖీలలో బట్టబయలైంది. వివరాలు ఇలా.. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారికి ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలను మంజూరు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి రెండేళ్ల క్రితమే జగనన్న కాలనీలో ఏర్పాటు చేసి లబ్ధిదారులతో గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలోనే గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, స్టీలు వంటివి ప్రభుత్వమే అందిస్తున్న విషయం తెలిసిందే.అయితే సత్యవేడు హౌసింగ్ శాఖలో గృహ నిర్మాణాల ముసుగులో వందలాది సిమెంట్ బస్తాలు దారి మళ్లినట్టు ఆరోపణలు వచ్చాయి.ఇక్కడ హౌసింగ్ శాఖ ఏఈగా పనిచేస్తూ రెండు నెలల క్రితమే పదవి విరమణ చేసిన వెంకటసుబ్బయ్య హయాంలో సిమెంట్ బస్తాలు మాయమైనట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి.ఈ నేపథ్యంలో రిటైర్మెంట్ అయిన వెంకటసుబ్బయ్య హౌసింగ్ శాఖకు సంబంధించిన రికార్డులను ప్రస్తుత ఇంచార్జి హౌసింగ్ ఏఈగా పనిచేస్తున్న సుబ్రమణ్యంకు అప్పగించగా దొంగాట ఆడుతూ వచ్చారు.సమాచారం అందుకున్న ఉన్నతాధికారులకు రంగ ప్రవేశం చేశారు.ఈ క్రమంలో గూడూరు హౌసింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు బుధవారం సత్యవేడు హౌసింగ్ శాఖ కార్యాలయాన్ని సందర్శించారు.అదే సమయంలో రిటైర్మెంట్ అయిన హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య కార్యాలయానికి చేరుకుని సిమెంటు,స్టీల్ కు సంబంధించిన రికార్డులను అప్పగించారు.ఈ క్రమంలో హౌసింగ్ ఈఈ మోహన్ రావు గూడౌన్లో ఉన్న సిమెంట్ బస్తాలు,లబ్ధిదారులకు పంపిణీ, గోడౌన్కు వచ్చిన సిమెంట్ బస్తాలు తదితర వివరాలను పరిశీలించారు. సిమెంట్ బస్తాలు నిల్వ,పంపిణీలో భారీ తేడాను గుర్తించి గోల్మాల్ జరిగినట్టు తేల్చారు.ఈ సందర్భంగా హౌసింగ్ ఈఈ మోహన్ రావు మీడియాతో మాట్లాడుతూ సత్యవేడు హౌసింగ్ డివిజన్కు సంబంధించి 1400 సిమెంట్ బస్తాలు కనబడటం లేదన్నారు.ఇందులో సత్యవేడుకు సంబంధించి 700 సిమెంట్ బస్తాలు,నాగలాపురం సంబంధించి మరో 700 బస్తాలు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.వీటి విలువ మూడు లక్షల 78 వేల రూపాయలు ఉంటుందని ఆయన చెప్పారు.నాగలాపురం హౌసింగ్ ఇంచార్జ్ ఏఈగా వెంకటసుబ్బయ్య పనిచేశారన్నారు.ఈ 1400 సిమెంట్ బస్తాలు గూడౌన్కు చేరకనే మార్గమధ్యలోనే దారి మళ్లించినట్టు ఆయన పేర్కొన్నారు.ఇక సిమెంట్ గూడౌన్లో కూడా కొన్ని సిమెంట్ బస్తాలు మాయం జరిగిందన్న ఆరోపణలపై పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలన,గూడౌన్ తనిఖీ చేయాల్సి ఉందన్నారు.దీనిపై నివేదికను ఉన్నతాధికాలకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ఇన్చార్జి ఏఈ సుబ్రమణ్యం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదానమే మహా దానం

-బాబాజీ అనుగ్రహా సేవ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ఎస్.ఎం.ముబారక్

విశాలాంధ్ర - తిరుపతి : అన్ని దానాలలోకి అన్నదానమే గొప్పదని బాబాజీ అనుగ్రహ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ఎస్.ఎం. ముబారక్ చెప్పారు. తిరుపతి నగరంలోని అలిపిరి, కపిల తీర్థం తదితర ప్రాంతాల్లో నిరాశ్రయులుగా ఉన్న వారికి ట్రస్ట్ ఆధ్వర్యంలో విజిటేబుల్ బిర్యాని, కేసరి బాత్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని జన్మలలోకి ఉత్తమమైనది మానవ జన్మని దీన్ని సార్థకం చేసుకోవడం అవసరమన్నారు. మన తోటి వారు ఒక్క పూట అన్నం లేక అవస్థలు పడుతుండటం బాధాకరమన్నారు. తిరుపతి నగరంలో ఎంతోమంది నిరాశ్రయులు ఆకలితో అలమటిస్తూ రోడ్డు పక్కన పడుకుని ఉన్నారని వివరించారు. అలాంటివారికి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహారాన్ని అందించడం జరుగుతోందని ఇది బాబాజీ అనుగ్రహంగా తాను భావిస్తున్నానని వివరించారు. ఇప్పటివరకు అన్నదానాలు వస్త్ర దానాలతో కలిపి 100 కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులోనూ ఈ మహా దాన కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఎస్ ఎం రెహమాన్, మేనేజర్ ఎస్ .మహమ్మద్ పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాణం కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

-బీజేపీ నేత కోలా ఆనంద్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: నవ సమాజ నిర్మాణం కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ చెప్పారు. తొట్టంబేడు మండలంలోని కారకొల్లు, కంచనపల్లి, శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ఉడమలపాడు, మంగలపురి, ఏర్పేడు మండలంలోని ఆమందూరు, ఏర్పేడు, రేణిగుంట మండలంలోని వెదుల్లచెరువు, గుత్తివారిపల్లిలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో - కన్వీనర్, జిల్లా సెక్రెటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కండ్రిగ ఉమ, చాగణం శైలజ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. డి. బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మాజీ జిల్లా సెక్రెటరీ లింగారెడ్డి చంద్రశేఖరరెడ్డి, మండలాల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, కునాటి నాగరాజు, ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, ఏర్పేడు సర్పంచ్ శివారెడ్డి, కుప్ప ప్రసాద్, ప్రధానకార్యదర్శులు కందాటి మునిరాజా, ఆర్కాడు వంశీ, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, మర్థాల రమేష్, రవీంద్రన్, పల్లం చెంగల్రాయులు, విస్తారకు రామిరెడ్డి, ధర్మయ్య యాదవ్, యుగ%శ్రీ%ధర్, కె. ధన రాజ్, చింతం రాజా రాయల్, మర్థాల రమేష్, పెద్దపాలెం రవి అచ్చారి, కందాటి సుబ్బరామిరెడ్డి, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయల రమేష్ యాదవ్, తానికొండ్ల భరత్, వినోద్, సజ్జ హరీష్, సాయి, కుమార్, శివ, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను బైండోవర్ చేసుకునే అధికారం పోలీసులకు లేదు

విశాలాంధ్ర - గూడూరు : టీడీపీ నాయకులను బైండోవర్ చేసుకునే అధికారం పోలీసు అధికారులకు లేదని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గత రెండు రోజులుగా పోలీస్ శాఖ అధికారులు టిడిపి నాయకులను బైండోవర్ చేసుకుంటామని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థపై ఉన్న నమ్మకంతో ఈ ప్రాంతంలోని టిడిపి నాయకులు 2010లో సంతకాలు చేశారని, దానిని ఆసరాగా తీసుకొని పోలీసు అధికారులు ప్రస్తుతం టిడిపి నాయకులను బైండోవర్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బైండోవర్ చేసుకునే అధికారం పోలీసులకు లేదని కేవలం తాసిల్దారులకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ మేరకు న్యాయస్థానాలు తీర్పు వెల్లడించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రహీం, ఇజ్రాయెల్ కుమార్, శివప్రసాద్ గౌడ్, సునీల్, సద్దాం పాల్గొన్నారు.

సత్య వేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం - ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : అంగన్వాడీల చర్చలు విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు ఏఐటీయూసీ సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇంటిని ముట్టడించారు. వారికి మద్దతుగా సిపిఎం సత్య వేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మహేష్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబు, సత్యవేడు నియోజకవర్గ సిఐటియు కార్యదర్శి రమేష్ మద్దతుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేకుండా మొక్కుబడిగా చర్చలు జరిపారని విమర్శించారుసీనియర్ మంత్రిగా ఉండిన బొత్స సత్యనారాయణ అంగన్వాడి సమస్యల పరిష్కారంలో అనాలోచితంగా మాట్లాడడం ఎన్నికల తరువాత పరిష్కారం చేస్తామని మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు సంక్రాంతి తర్వాత చర్చిస్తావని వంక తిరుగుడు గా మాట్లాడడం ప్రత్యామ్నాయం చూసుకుంటామని బెదిరించడం ఆయనకు తగదని హెచ్చరించారు ఇ లాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని అంగన్వాడీల ఉద్యమం పోరాటాలతోనే తమ డిమాండ్స్ ని పరిష్కారం చేసుకుంటూ గత 30 సంవత్సరాలుగా ఉద్యమంతోనే డిమాండ్లను సాధించుకున్నారని గుర్తు చేశారు అంగన్వాడీలపై ప్రతాపం చూపించిన గత పాలకులను ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించిన సంఘటన కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాకపోతే గత ముఖ్యమంత్రులు పట్టిన గతే పడుతుంది అని తీవ్రంగా హెచ్చరించారు అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకపోతే సమ్మెను ఉధృతం చేసి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లను దిగ్బంధనం చేయడమే కాక ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల ఇండ్లను కూడా ముట్టడిస్తామని సందర్భంగా వారు హెచ్చరించారురాష్ట్రంలో ప్రభుత్వం అనేక పథకాలకు బటన్ నొక్కి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి అంగన్వాడీల సమస్యలకు కూడా మరొక బటన్ నొక్కాలని కోరారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిని ఓడించడానికి అంగన్వాడీలు బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. అంగన్వా డీల సమ్మెకు గ్రామాల్లోని ప్రజలు మద్దతిస్తున్నారని ప్రజలు కూడా అర్థం చేసుకుంటున్నారని ఈ ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ప్రజలు భావిస్తున్నారని వారి సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలనే వారు డిమాండ్ చేస్తూ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని పోలీస్ అధికారులు కు ఇచ్చి ఎమ్మెల్యేకు చేర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటికి బయలుదేరిన పిచ్చాటూరు అంగనవాడిలను పిచ్చాటూరు పోలీసులు అరెస్టు చేయగా రోడ్డుపై రాస్తారోకో చేయడంతో పోలీస్ అధికారులు విడిచిపెట్టారని తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండాపిచ్చాటూరు నారాయణవనం ఎస్సైలు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగలాపురం నాగరాజు ఆర్ మురుగేషన్ జే రామచంద్రారెడ్డి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రాజేశ్వరి పిచ్చాటూరు ప్రాజెక్టు అధ్యక్షులు ఇంద్రాణి, కృష్ణవేణి, సత్యవేడు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు నిర్మల శాంతి, ఐ ఎఫ్ టి యు యూనియన్ నాయకులు పద్మ సుప్రజ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు 16 రోజు కూడా కొనసాగిస్తున్న సమ్మె

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరిలో అంగనవాడి వాళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె 16 రోజు చేరుకోవడం జరిగింది మంత్రులు చర్చల పేరుతో కాలయాపన చేస్తూ అంగన్వాడీలను బెదిరించి విధులుగా హాజరుకావాలని చెప్పడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం మీకు చేతనైతే జీతాలు పెంచండి లేకుంటే మీరు దిగిపోండి అని అంగన్వాడీలు ముక్తకంఠంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నినాదాలు చేస్తున్నారు. నగిరిలో కూడా ఈరోజు అంగన్వాడి శిబిరంలో పాల్గొనే సంఘీభావం తెలిపిన ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీసీ సీనియర్ నాయకులు సిఐటియు నాయకులు పెరుమాళ్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ధనకోటి పందివర్ణం మునెమ్మ శాంతి భవాని మలరు షీలా కస్తూరి దేవిక అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యులు లేని పశువైద్యశాల..?

- పాడి రైతులు రచ్చ రచ్చ - స్పందించిన జిల్లా పశువైద్యాధికారి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్య పల్లి ప్రధాన పశువైద్యశాల లో సుమారు నెలల తరబడి వైద్యులు లేరు. ఓ ప్రయివేటు సిబ్బంది చే వైద్యం సాగుతోంది. ఈ క్రమంలో మందులు లేక సకాలంలో వైద్యం అందక పలు పశువులు చనిపోయిన పరిస్థితి. ఈ క్రమంలో బుధవారం ఆసుపత్రికి కూతవేటు దూరం ఉన్న పాడి రైతు ధర్మయ్య పాడి ఆవు చనిపోయింది. దీంతో వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన రైతులు ఆశాఖ పనితీరుపై విమర్శలు గుప్పించారు. దీంతో జిల్లా పశువైద్యాధికారి ప్రభాకర్ స్పందించి వెటనరి అసిస్టెంట్ ను నియామకం చేస్తూ అత్యవసర ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా అధికారి స్పందనపై పాడి రైతులు అభినందనలు తెలియజేసారు.

కనివిని ఎరుగని రీతిలో మొహెంజో దారో ఆవిష్కరణ 100వ సంవత్సరోత్సవం

జరుపుకుంటున్న శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్

విశాలాంధ్ర - చంద్రగిరి: డిసెంబర్ 27, 26, 2023 తేదీలలో 'మొహెంజో దారో ఆవిష్కరణ 100వ సంవత్సరాన్ని శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ జరుపుకుంటున్నది. అతిథుల సత్కారాలను స్వాగతిస్తూ దీప ప్రజ్వలన, దేవతారాదన నృత్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం వేడుకలకు నాంది పలికారు. అతిథులలో ముంబయిలోని ఎడ్యుకేషన్ వరల్డ్ సి.ఇ.ఓ. భవిన్ షా, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అమరేందర్ నాథ్, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పురావస్తు శాఖ అధిపతి మరియు పర్యవేక్షకుల బోర్డు చైర్మన్ డాక్టర్ పి. భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ పాటిల్, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ విద్యానికేతన్ ఇంటర్నే షనల్ స్కూల్ విద్యార్థులు తమ పవర్ స్లైడ్ ప్రజెంటేషన్లో 2023 విద్యా సంవత్స రాలకు సంబంధించిన వార్షిక నివేదికలను సమర్పించారు. యంగ్ ఇన్ టెక్ సహకారంతో హెరిటేజ్ క్లబ్ ప్రారంభించిన కార్యక్రమాల శ్రేణితో పాటు, మొహెంజోదారో ఈవెంట్ ప్రాముఖ్యత గురించి చర్చించారు. విద్యార్థులు ఫ్యాషన్ షో, ఫోటో గ్యాలరీ, వివిధ రకాల సాంప్రదాయ ఆటలతో మొహెంజొదారో సంస్కృతికి సంబంధించిన అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శిం చాడు. కలంకారి డిజైనర్లు, బుట్టలు అల్లేవారు, మట్టి కళాకారులచే నిర్వహించబడే స్టాల్స్ మరియు వర్క్ షాప్లు కూడా వేడుకల్లో భాగంగా ఉన్నాయి. దీనికి తోడు శిల్ప సంకల్ప, టీటీడీ శిలా విగ్రహ రూపకర్తలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇంటరాక్టివ్ కాన్ఫోర్స్ సింపోజియం, విద్యార్థి సంఘం మరియు ఆహ్వానించబడిన అతిథుల నుండి ప్రశ్నలు, సమాధానాలు ప్రదర్శనను ప్రేరేపిం చాయి. ఎడ్యుకేషన్ వరల్డ్ సి.ఐ.ఒ. భవిన్ షా, పాఠశాల విద్యార్థుల స్మారక ప్రయత్నాలకు ముగ్ధులయ్యారు. ఆర్కియాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ అమరేందర్ నాథ్ తన ప్రసంగంలో విద్యార్థుల ఆనందోత్సవం, ఉత్సాహంతో పాటు ప్రోత్సాహాన్ని అందిస్తూ తన ప్రశంసలతో మొదటి రోజు కార్యక్రమం ముగిసింది.

క్లైమ్ లు మరియు అబ్జెక్షన్ పరిష్కారంలో

ప్రత్యేక దృష్టి పెట్టండి

డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్‌లను జాగ్రత్తగా పరిశీలించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం - 2024 భాగంగా ఓటర్లు జాబితాను సంబంధించిన క్లెయిమ్స్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో , ఈఆర్‌ఓలతో, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలసి సమావేశమయ్యాప్రత్యేక ఓటర్లు జాబితా సవరణ కార్యక్రమం - 2024 లో పక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రోజువారి క్లెయిమ్ లను నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. ఓటర్లు కు సంబంధించిన ఫోటో ఎంట్రీస్, డెమోగ్రఫికల్ ఎంట్రీస్ ను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఫామ్-7,8 క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారుజిల్లా లోని ప్రతి నియోజకవర్గంలోనూ ఈఆర్వోలు, ఏఈఆర్వోల స్థాయిలోనే ఫామ్-6,7,8 దరఖాస్తుల విచారణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని క్వాలిటీ డిస్పోజల్ వుండాలి అన్నారు. మార్పులు చేర్పులకు సంబంధించిన జనవరి 22 వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండ రామిరెడ్డి, శ్రీనివాసులు, సూళ్లూరుపేట, గూడూరు ఆర్డీఓ లు చంద్ర ముని, కిరణ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరుల పాల్గొన్నారు.

యస్వీయూలో ఏ పి ఐ సెట్-2023స్పాట్ అడ్మిషన్స్

-డైరెక్టర్ డి. ఓ.ఏ.

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా ఐ సెట్ -2023(యం బి ఏ - ఎం సి ఏ) చేరదలచిన విద్యార్థులకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయం పక్షాన ఆచార్య శ్రీ మురళీ ఒక ప్రకటనలో తెలిపారు. యస్వీయూలోని వివిధ కళాశాలల్లో కొన్ని శాఖల్లో వున్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని చెప్పారు ఖాళీలను వెబ్సైటులో చూడవచ్చుని, 28/12/2023 నుండి 30/12/2 023 తేదీల్లో ఐ సెట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్ , స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని డివోఏ డైరెక్టర్ ఆచార్య మురళీ ఒక ప్రకటనలో తెలియజేశారు . పైన తెలిపిన తేదీలలో ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు డిఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చుని తెలియజేశారు. ఐ సెట్లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని,రెండు ఫేజ్ లలో ఐ సెట్ లో గతంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని, అలాగే స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీ రియంబర్స్ మెంట్ సౌకర్యం వర్తించదని ,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలను ఖాళీలను svuniversity.edu.in/doa వెబ్ సైట్ ద్వారా పొందవచ్చున్నారు.

----- నీటి వనరులను సంరక్షించి -----

భావితరాలకు అందించటానికి భాగస్వాములు కండి

తమ ప్రాంత సమస్యలను తెలియచేయండి : కిలారి సురేంద్రన్

విశాలాంధ్ర- చంద్రగిరి: భగవం తుడు మానవాళికి అందించిన సహజ వనరుల్లో ఒకటైన నీటి నిల్వల ప్రదేశాలైన వాగులు వంకలు గుంటలు చెరువులు కాలువలు ను సంరక్షించుకోవడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని సామాజిక సేవ తత్పరుడు కిలారి సురేంద్రన్ పిలుపునిచ్చారు. పకృతి ప్రసాదించిన జల వనరులను పరిరక్షించుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కురిసిన ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టుకొని తద్వారా భూమిలో నీటి శాతం పెంపొందించడానికి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. ప్రతి పొరుడు వర్షపు నీటి బొట్టును నిల్వ ఉంచి నీటిని పొదుపుగా వాడుకొని జల వనరులైన వాగులు వంకలు గుంటలు చెరువులు కాలువలను పరిరక్షిం చుకు ంటే అందులో నీటి నిల్వలు పెరిగి చుట్టుపక్కల రైతుల భూముల్లో నీటి శాతం పెరుగుతాయి అన్నది వాస్తవ కథనం. అయితే ప్రస్తుత సమాజం వాటిని విస్మరించి స్వలాభేపేక్షతో యదేచ్ఛగా సహజ వనరులైన నీటి నిల్వలు ఉండే ప్రాంతాలను కబ్జా చేస్తూ ఉండటంతో అవి కనుమరుగైపోతున్నాయి. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపా రస్తులు భారీగా పంట పొలాలను కొనుగోలు చేసి వాటి చుట్టుపక్కల ఉంటున్న ప్రభుత్వ భూములను వాగులు వంకలను పూడ్చి వాటిని కనుమరుగు చేసి తమ వెంచర్లో కలుపుకొని భారీగా లాభాలు ఆర్జిస్తూ భావితరాల బవిష్యత్తును విస్మరిస్తుండటం శోచనీయం. కంచే చేను మేస్తే... చందాన వాటిని కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు కొందరు మామూళ్ల మత్తులో జోగుతూ వారి బాధ్యతలు విస్మరిస్తూ తమ తమ వారసులకు భారీగా ఆస్తులు కూడ పెట్టే పనిలో నిమగ్నమవుతున్నారని ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారు. మరోపక్క రాజకీయ నేతల ధన దాహానికి పట్టణం పల్లె ప్రాంతాలనే తేడా లేకుండా నీటి వనరులు నిల్వ ఉండే ప్రాంతాలైన చెరువులు కుంటలు కాలువలు ఎక్కడ కనిపిస్తే అక్కడ పాగా వేసి తమ అధికార బలంతో ప్రభుత్వ అధికారులను లొంగదీసుకుని వాటిని కబళిస్తూ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. అభివృద్ధి పేరుతో రహదారుల నిర్మాణ సమయంలో ఈ అధికారులు ప్రత్యేకించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సహజ సిద్ధమైన నీటి పారుదల ప్రాంతాలైన కాలువలు చెరువులను మింగేసి రహదారుల నిర్మాణానికి అనుమతి ఇస్తూ రహదారుల పక్కన ఉండే రైతులకు ప్రజానీకానికి తీవ్రమైన నష్టాన్ని మిగిలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నీటి నిల్వ కోసం ప్రత్యేకమైన ప్రణాళికలను రూపొందించి ఇంకుడు గుంటలు, నది పరివాహక ప్రాంతాలలో అండర్ బ్రిడ్జిలు కడుతూ నీటి సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఇలాంటి చర్యలు కనుమరుగవటంతో భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే మిగిలే అవకాశం ఉంది. దోచుకున్న వాళ్లకు దోచుకున్నంత అన్న చందాన ఒక్క రియల్ వ్యాపారస్తులే కాకుండా రైతులు సైతం వారి పొలం పక్క ఉంటున్న చెరువులు కుంటలు వాగులు వంకలు ఆక్రమిస్తుండం జనాభా పెరిగే కొద్దీ నివాస స్థలాలను కొనుగోలు చేయలేని ప్రజలు సైతం అవగాహన లోపంతో వాటిని ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. మండలంలో ఇలా ఆక్రమణలకు గురైన గురవుతున్న నీటి నిల్వల ప్రాంతాలైన వంకలు వాగులు, చెరువులు కుంటలను కాపాడటానికి మన వంతుగా దీనిని ఒక మహా యజ్ఞం లా కార్యక్రమాన్ని ప్రారంభించి అడ్డుకట్ట వేయటానికి పూనుకుం దామని కిలారి సురేంద్రన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఏ ఒక్కరి వలన వీలయ్యేది కాదని ప్రజలందరి భాగస్వామ్యంతోనే వీటిని నివారించే అవకాశం ఉన్నందున సస్యశ్యామలంగా ఉండే పంట పొలాలు బీటలు బారి ఎడారిగా మారకముందే ప్రజలు వారి వారి ప్రాంతాలలో ఆక్రమణలకు గురైన గురవుతున్న భూముల సర్వే నంబర్లు, క్లాసిఫికేషన్లు, విస్తీర్ణం ఫోటోలతో సహా ఈ అడ్రస్సుకు కానీ లేదా సెల్ నెంబర్ కు గాని పంపి భావితరాల భవిష్యత్తుకు పునాది వేద్దామంటూ ఆయన పిలుపునిచ్చారు. అడ్రస్: కిలారి సురేంద్రన్, ఇంటి నెంబర్.10-34, కిలారి శాంతి సురేంద్రన్ పబ్లిక్ లైబ్రరీ ఎదురుగా, భారతి నగర్, చంద్రగిరి.

ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం చర్చలు పేరుతో అంగన్వాడీలు మోసం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర సంగం పిలుపులో భాగంగా బుధవారం జిల్లాలో ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది అని ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. చిత్తూరులో స్థానిక శాసనసభ్యులు శ్రీనివాసులు ఇల్లు ముట్టడి కి అంగన్వాడీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగానే పసికట్టిన శాసనసభ్యులు ఇంటిలో లేకుండా వెళ్లిపోవడం జరిగింది.దీంతో ఆగ్రహించిన అంగన్వాడీలు అక్కడే బయట నుంచి ఎమ్మెల్యే వచ్చేంతవరకు లేచేది లేదని బైఠాయించారు. వన్ టౌన్ సిఐ రంగ ప్రవేశం చేసి శాసనసభ్యులతో మాట్లాడినా ఫలితం లేకపోవడంతో వారి సతీమణి బయట వచ్చి వినతిపత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయు- ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, నాగరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు దుర్మార్గమన్నారు. చర్చలకు పిలిచి నాయకులను అవమానించడం సరైనది కాదన్నారు. వేతనాలు పెంచే ప్రసక్తే లేదని చెప్పడానికి తీవ్రంగా ఖండించారు. గ్రాట్యుటి విషయంలో కోర్టుకు వెళ్ళండి అని చెప్పడం సిగ్గుచేటు .కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా కోర్టుకు వెళ్ళమని చెప్పడం బాధ్యతరాహిత్యం. చర్చల సందర్భంగా మంత్రులు మీ సమస్యలను ఇంకా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేదని చెప్పడం చూస్తే మోసం కాదా అని తెలిపారు. గత 16 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలు రోడ్లమీద అలమటిస్తుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లలేదని చెప్పడం ఇంకా సమయం కావాలని కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఆలస్యం చేసిన సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని జనవరి 3న కలెక్టరేట్ల ముట్టడిని భారీ ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తే తప్ప లేని పక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు అంగన్వాడి సంఘం జిల్లా నాయకులు సుజని, సుభాషిని, బుజ్జి అంగన్వాడి సంఘం నాయకులు ప్రభావతి సిఐటీయు నాయకులు బాలసుబ్రమణ్యం, ఏఐటీయూసీ నాయకులు రమాదేవి గోపీనాథ్ మనీ ప్రతిపాట అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీతాలు పెంచే వరకు సమ్మె ఆగదు

ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి - 16వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జీతాలు పెంచే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్వాడీలు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం, అంగన్వాడీ సంఘాల మధ్య జరిగిన మలి దశ చర్చలు కూడా విఫలమైన నేపథ్యంలో బుధవారం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్ టీయూ అనుబంధ సంఘాల అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆయన క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఐఎఫ్ టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామిశెట్టి వెంకయ్య అంగన్వాడీలకు మద్దతుగా వచ్చి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీల సమస్యలు తాను విన్నానని, ఉన్నానని, పరిష్కరిస్తానని చెప్పి ఇప్పుడు తనకేమీ తెలియదన్నట్లు తానేమీ చూడటం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాల ప్రచారానికి పెడుతున్న ఖర్చులో కొంత కేటాయించినా అంగన్వాడీల సమస్యలు ఎప్పుడో పరిష్కారమయ్యేవని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. గ్రాట్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా తనకేమీ తెలియదన్నట్లుగా వ్యవహరించడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించలేమని చెప్పి... మాట వినకుంటే ప్రత్యామ్నాయం చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కుమార్తె పవిత్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, గురవయ్య, గంధం మణి, రేవతి, ఐఎఫ్టీయూ నాయకులు భారతి, కల్పన, శోభ, స్వర్ణ పాల్గొన్నారు.